# అభివృద్ధిని చూసి ఓటేయండి




గొల్పర్తిలో బొట్టుపెడుతున్న మహిళలను ఆలింగనం చేసుకుంటున్న మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**గిరిజన తండాలను పంచాయతీలుగా చేసింది**

**సీఎం కేసీఆర్ ప్రభుత్వమే**

**మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

రామాయంపేట, నవంబర్ 4: మీ పద్మక్కను ఆదరించండి, అండగా ఉండి, మీకు న్యాయం చేస్తానని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి, గిరిజన తండా, రామాయంపేట గిరిజన తండా, కోమటిపల్లి గిరిజన తండాతోపాటు గోల్పర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గొల్పరి గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ ముందుకు సాగారు. మహిళలతో కలిసి బతుకమ్మ, కోలాటం ఆటలు ఆడారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామాయంపేట గిరిజన తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయంలో మొక్కులు చెల్లించారు. గిరిజన మహిళలతో కలిసి గిరిజన వేషధారణలో ఆడిపాడారు. కోమటిపల్లి గిరిజన తండాలో అంతే ఉత్సాహంగా గ్రామస్తులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్షాలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌కే ఓటేయాలన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తండాలను పంచాయతీలుగా మార్చామని, ప్రతి తండాకు రోడ్డు సౌకర్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించామన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని, ఓట్ల కోసం వచ్చే వారి మాటలు నమ్మద్దని అన్నారు. ప్రజల కోసం సీఎం కేసీఆర్ పార్ ప్రవేశ పెట్టిన ఎన్నికల వాగ్దానాలన్నీ నేరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, మాజీ చైర్మన్ సరాఫ్ యాదగరి, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, రామాయంపేట మాజీ సర్పంచ్ పాతూరి ప్రభావతి, కౌన్సిలర్లు దేమె యాదగిరి, మల్యాల కవిత, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బీఆర్ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, శ్యాంసుందర్, చింతర యాదగిరి, గొల్పర్తి యాదగిరి, డైరెక్టర్లు చింతల రాములు, మర్కు దత్తు, కో–ఆప్షన్ మెంబర్ బాలుగౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



బ్రాహ్మణపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు, ప్రజలు

# సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లలా పాలన



బ్రాహ్మణపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మకండి**

**కారు గుర్తుకు ఓటేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించండి**

**నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు**

**బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి**

నర్సాపూర్, నవంబర్ 4: తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ, పరిపాలన సాగిస్తున్నాడని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. శనివారం నర్సాపూర్ మండలంలోని తుజాల్‌పూర్, తిర్మలాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలనలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఆయన తీసుకువచ్చిన పథకాలు ప్రతి గడపకూ అందాయన్నారు. నీళ్లకు ప్రతి గ్రామంలో గోస పడేవారని, మిషన్ భగీరథతో ఆ కష్టం తీరిందని వెల్లడించారు. కేసీఆర్‌కు అండగా ఉంటూ, కారు గుర్తుకు ఓటేసి మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని వివరాలు వెల్లడిస్తూ, అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.


**తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచి..**

**– ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

తెలంగాణ రాష్ట్రం దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దిక్సూచిలా మార్చాడని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నో అభివృద్ధి పనులు చేసినందుకు చాలా గర్వంగా ఉందని, సీఎం కేసీఆర్ బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, జడ్పీటీసీ బాబ్యానాయక్, మాజీ ఎంపీపీ లలితానర్సింగ్, సర్పంచ్‌లు శ్రీరాములు, కవిత, బీఆర్ఎస్ నాయకులు సత్యాగౌడ్, వంజరి శ్రీనివాస్, నర్సింగ్, కొండల్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మండలంలో ఊపందుకున్న ప్రచార పర్వం

తూప్రాన్, నవంబర్ 4: తూప్రాన్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఊపందుకున్నది. శనివారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో చైర్మన్ రాఘవేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సతీశ్‌చారి, స్థానిక కౌన్సిలర్ పద్మామల్లేశ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని వట్టూరు, జెండాపల్లి, నాగులపల్లి, ఇమాంపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్స్ కమిటీ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి హాజరై ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వప్నావెంకటేశ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, నాయకులు మాచిరెడ్డి కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగులపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చిలిపిచెడ్, నవంబర్ 4: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. చిలిపిచెడ్ మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను చూసి, కారు గుర్తుకు ఓటు వేసి నర్సాపూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి పనుల గురించి తెలుపుతూ ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు కృష్ణ, మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.



చిలిపిచెడ్: నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న అజ్జమర్రి కాంగ్రెస్ కార్యకర్తలు

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు

రామాయంపేట, నవంబర్ 4: మండల పరిధిలోని అక్కన్నపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మెదక్ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం రామాయంపేట పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో అక్కన్నపేటకు చెందిన 50మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మెదక్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

# గ్రామాల్లో అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

శివ్వంపేట, నవంబర్ 4: బీఆర్ఎస్ హయాంలో కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని శివ్వంపేట మండల నాయకులు అన్నారు. శనివారం మండలంలోని సికింద్లాపూర్, బిజిలీపూర్, గంగాయిపల్లి, చండి, బొజ్యతండా, రెడ్యాతండా గ్రామ పంచాయతీల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డిల ఆదేశానుసారం మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కళ్లముందే కనిపిస్తున్నాయని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. కార్యక్రమానికి ముందుగా సికింద్లాపూర్‌లోని దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లావణ్యామాధవరెడ్డి, సర్పంచ్‌లు ఏనుగు సుధాకర్‌రెడ్డి, చంద్రకళ శ్రీశైలం, కన్నారం దుర్గేశ్, బాలమణి నరేందర్, పూల అర్జున్, ఎంపీటీసీలు నర్సింహారెడ్డి, మర్రి సత్తిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు కృష్ణారావు, వేణుగోపాల్‌రెడ్డి, సిలువేరి వీరేశం, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, రవినాయక్, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు